పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

● ఎమ్మెల్యే బీఎల్ఆర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 5: ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలంలో సబ్‌కలెక్టర్ అమిత్ నారాయణ్ అధ్యక్షతన జరిగిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 7న వినాయకచవితి పండుగ సందర్భంగా మండపాల వద్ద అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. వినాయకుడి మండపాల వద్ద పోలీసు, విద్యుత్, మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీసు అధికారుల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ఒక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయవద్దని, మెసేజ్‌లు పంపవద్దని, అలా చేస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, తాసీల్దార్ హరిబాబు, పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 122 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.3,89,200 విలువగల చెక్కులను గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అందించారు. కార్యక్రమంలో నాయకులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, జిందా, శంకర్‌రెడ్డి, తిప్పన రవీందర్‌రెడ్డి, సైదులు, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే బాలూనాయక్

కోరుట్ల వద్ద సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట, సెప్టెంబర్ 5: మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. గురువారం మండలంలోని కోరుట్ల లెప్పతండా నుంచి కోరుట్ల వరకు రూ.2.25కోట్లతో సీసీ రోడ్డు పనులకు, కోరుట్ల నుంచి కంబాలపల్లి పీడబ్ల్యూడీ రోడ్డు వరకు రూ.80 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో గ్రామాల్లో సీసీ రోడ్లతో పాటు బీటీ రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. త్వరలో మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈఈ ఖాజన్‌గౌడ్, డీఈ భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు పార్వతీ చందునాయక్, ముత్యాల సర్వయ్య, గోవిందుయాదవ్, మాజీ జడ్పీటీసీలు బుజ్జీలచ్చి రాంనాయక్, సురేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు జాలె నర్సింహారెడ్డి, శ్రీశైలంయాదవ్, సిరాజ్ ఖాన్, వెంకటయ్యగౌడ్, మాధవరెడ్డి, హరికృష్ణ, కొర్ర రాంసింగ్‌నాయక్, మల్లారెడ్డి, గిరి, కొర్ర రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

వరద బాధితులకు టీఎన్‌జీఓస్ విరాళం

సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మురళి, శేఖర్‌రెడ్డి

సమావేశంలో పాల్గొన్న టీఎన్‌జీవోస్ నాయకులు

నీలగిరి, సెప్టెంబర్ 5: వరద బాధితులకు టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉద్యోగుల ఒకరోజు మూల వేతనాన్ని విరాళంగా అందిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగిళ్ల మురళి, బేజాల శేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు చాలా ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ఇలాంటి విపత్తుల బాధితులకు సాయం అందించేందుకు, ప్రజలకు సాయం అందించేందుకు ఉద్యోగులు ముందుంటారని పేర్కొన్నారు. రాష్ట్ర ఉద్యోగ జేఏసీ తీసుకున్న నిర్ణయాన్ని జిల్లా ఉద్యోగులు స్వాగతిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పంటనష్టాన్ని అంచనా వేసేందుకు పూర్తిస్థాయిలో సర్వే

● జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్

మాడ్గులపల్లి : దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న డీఏఓ

దామరచర్ల/మాడ్గులపల్లి, సెప్టెంబర్ 5: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసేందుకు పూర్తిస్తాయిలో సర్వే చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్ తెలిపారు. దామరచర్ల మండలంలోని వాడపల్లి గ్రామ శివారులో పత్తి, వరి పంటలను, మాడ్గులపల్లి మండలంలోని పూసలపాడు గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంటచేలను గురువారం ఆయన పరిశీలించారు. రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నష్టపోయిన పంటను స్థానిక వ్యవసాయ అధికారులు, సిబ్బందితో సర్వేచేయించి నివేదిక ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు. ఆయన వెంట ఏఓలు ఉమారాణి, శివరాంకుమార్, కంపసాగర్ శాస్త్రవేత్తలు పల్లవి, రాములమ్మ, ఏఈఓలు పార్వతి, వేణుగోపాల్, రైతులు ఉన్నారు.

కొనసాగుతున్న రుణమాఫీ సర్వే

మునుగోడు, సెప్టెంబర్ 5 : మండలంలోని పులిపలుపుల క్లస్టర్ పరిధిలో రుణమాఫీ కానీ, రేషన్‌కార్డులు లేని రైతు కుటుంబాల వివరాలను గురువారం ఏఓ పద్మజ నమోదు చేశారు. క్లస్టర్ పరిధిలో రుణమాఫీ కాని రైతుల వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. కార్యక్రమంలో ఏఈఓ మాదగోని నరసింహగౌడ్, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777196	తుంగతుర్తి: 9182777638

మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

● ఎస్పీ శరత్‌చంద్ర పవార్

సదస్సులో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 5: నల్లగొండను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. మిర్యాలగూడలో గంజాయి సేవించి పట్టుబడిన 130 మంది యువకులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని లక్ష్మీగార్డెన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో గంజాయి టెస్టింగ్ కిట్‌లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల మాదిరిగానే పోలీసులు ప్రతి రోజు గంజాయి టెస్టులు నిర్వహించాలన్నారు. గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల యువత తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటుందన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను సేవిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదకద్రవ్యాల క్రయవిక్రయాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఎవరైనా గంజాయి సేవించినా, క్రయవిక్రయాలు జరిపినట్లు తెలిసినా వివరాలను 8712670266 నెంబర్‌కు లేదా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐలు కరుణాకర్, వీరబాబు, నాగరాజు, జనార్దన్, ఎస్ఐలు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి పోలీస్‌స్టేషన్ పరిశీలన

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ శరత్‌చంద్రపవార్ తనిఖీ చేశారు. స్టేషన్‌లోని పెండింగ్ కేసుల రికార్డులను పరిశీలించారు. కేసులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐ వీరబాబు, ఎస్ఐ శేఖర్ ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి మృతికి మాజీ ఎమ్మెల్యే భగత్ సంతాపం

త్రిపురారం, సెప్టెంబర్ 5: మండలంలోని చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొల్లిగొర్ల సైదులు అనారోగ్యంతో గురువారం ఉదయం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ గ్రామానికి వెళ్లి సైదులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దామెర్ల జానయ్య, శీలం వెంకటేశ్వర్లు, కొనకంచి సత్యనారాయణ, బొల్లిగొర్ల రాజు, మట్టయ్య, కుంటిగొర్ల రాజు ఉన్నారు.

మహిళ అదృశ్యం.. కేసు నమోదు

తిప్పర్తి, సెప్టెంబర్ 5 : మండలంలోని కేశరాజుపల్లి గ్రామానికి చెందిన మహిళ అదృశ్యమైనట్లు ఏఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. చండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన ఓర్సు వెంకటయ్య కుమార్తె అరుణను అదే గ్రామానికి చెందిన రూపని లింగయ్యకు ఇచ్చి వివాహం జరిపించారు. ఐదు నెలలుగా ఇరువురి మధ్య కుటుంబ కలహాలు చోటు చేసుకుంటుండడంతో అరుణ కేశరాజుపల్లిలో ఇల్లు అద్దెకు తీసుకొని నివాసముంటున్నది. గతనెల 29న ఇంటి నుంచి బయటికి వెళ్లిన అరుణ తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతికినా ప్రయోజనం కనిపించక పోవడంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అరుణ తండ్రి వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు.

ఎన్జీలో గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు

రామగిరి, సెప్టెంబర్ 5: నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసేందుకు అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఆసక్తి ఉన్న వారు ఈ నెల 10లోగా దరఖాస్తులను కళాశాలలో అందచేయాలని కోరారు. వారికి ఈ నెల 11న కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. నెట్, సెట్, పీహెచ్‌డీ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. తెలుగు 6, హిందీ, ఉర్దూ, వాణిజ్యశాస్త్రం, బిసెస్ అనలటిక్స్, ఫిజిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో ఒక్కొక్కటి , కంప్యూటర్ సైన్స్, పొలిటికల్ సైన్స్‌లో రెండు ఖాళీలు ఉన్నట్లు వెల్లడించారు.

'ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు మున్సిపాలిటీలో సంప్రదించాలి'

మిర్యాలగూడ టౌన్, సెప్టెంబర్ 5: ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అనుమతి పొందని లేఅవుట్‌లలో ప్లాట్లు కొనుగోలు చేసి ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వారి మొబైల్స్‌కు వచ్చే మెసేజ్‌లకు స్పందించాలని సూచించారు.

టాటా వెంకటరమణ మోటార్స్‌లో కర్వ్ ఎస్‌యూవీ కూపే కారును ఆవిష్కరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వీవీసీ సంస్థ చైర్మన్ రాజేంద్రప్రసాద్

టాటా మోటార్స్‌లో నూతన కారు ఆవిష్కరణ

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 5: నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని చర్లపల్లిలో గల టాటా వెంకటరమణ మోటార్స్‌లో కొత్తగా వచ్చిన కర్వ్ ఎస్‌యూవీ కూపే కారును గురువారం రోడ్లు ,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా జిల్లా కేంద్రంలోనే టాటా మోటార్స్ షోరూం ఏర్పాటు చేసి ప్రజలకు కర్వ్ కారు లాంటి కొత్త మోడల్స్‌ను అందుబాటులో ఉంచడం గొప్ప విషయమన్నారు. వీవీసీ, వీఆర్ఏ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వీవీ.రాజేంద్రప్రసాద్, టాటా మోటార్స్ కంపెనీ రీజినింగ్ మేనేజర్ గోపికృష్ణ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతికతో ప్రీమియ్ డిఫరెన్సియోటెడ్ డిజైన్‌తో కారును పరిచయం చేశామన్నారు. మొదటగా కూపే డిజైనింగ్ చేసిందే టాటా మోటార్స్ అని, తమ వద్ద కర్వ్ కారు, పెట్రోల్, డీజిల్ కార్లు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, టాటా మోటర్స్ డీలర్ ప్రిన్సిపల్ విక్రమ్ ఆదిత్య, జీఎం శరత్‌కుమార్, మేనేజర్ యాకూబ్, టీం లీడర్లు రాకేశ్, రవీందర్, పొలగోని సైదులు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

మూసీకి తగ్గిన ఇన్‌ఫ్లో .. రెండు గేట్ల ద్వారా నీటి విడుదల

మూసీ రెండు గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

కేతేపల్లి, సెప్టెంబర్ 5 : మూసీ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో గురువారం తగ్గుముఖం పట్టింది. ఉదయం 8,773 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా సాయంత్రానికి 5,680 క్యూసెక్కులకు తగ్గింది. ఉదయం 5 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేసిన అధికారులు సాయంత్రానికి మూడు గేట్లను మూసివేసి 2 గేట్ల ద్వారా 2,445 క్యూసెక్కుల నీటిని నదిలోకి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 645 అడుగులు (4.46 టీఎంసీలు)కాగా ప్రస్తుతం 641.60 అడుగులు (3.59 టీఎంసీలు) ఉన్నట్లు అధికారులు తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

● ఆర్డీఓ శ్రీరాములు

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ

చందంపేట(నేరేడుగొమ్ము), సెప్టెంబర్ 5 : పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు అన్నారు. గురువారం నేరేడుగొమ్ము తాసీల్దార్ కార్యాలయంలో రైతులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 630 ప్రభుత్వ భూముల సర్వేలో వాస్తవ రైతులను గుర్తించి వారికి పట్టాలు ఇస్తామన్నారు. రైతులు అధైర్యపడొద్దని, త్వరలోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే సర్వే నం.630 భూమిని రైతుల రికార్డులను పరిశీలించినట్లు చెప్పారు. సుదీర్ఘ కాలం కబ్జాకాస్తులో ఉన్న రైతులకు న్యాయం చేస్తానన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి తాసీల్దార్ శ్రీనివాస్, డీటీ అయూబ్, ఎస్ఐ సతీశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

దేవరకొండరూరల్, సెప్టెంబర్ 5 : మండలంలోని పడ్మట్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పల్లె అంజయ్య గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గ్రామానికి వెళ్లి అంజయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్, శ్రీకాంత్‌రెడ్డి, తులసీరాం, బాలు ఉన్నారు.

కంపసాగర్ కేజీబీవీలో విద్యార్థినికి డెంగీ

పాఠశాలను సందర్శించిన జిల్లా మలేరియా అధికారి దుర్గయ్య

పాఠశాల ఆవరణలో మురుగు గుంతల్లో ఆయిల్ బాల్స్ వేస్తున్న వైద్య సిబ్బంది

త్రిపురారం, సెప్టెంబర్ 5: మండలంలోని కంపసాగర్ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఉన్న కేజీబీవీ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని శ్రీజకు డెంగీ జ్వరంతో బాధపడుతున్నది. విషయం తెలుసుకున్న జిల్లా మలేరియా అధికారి దుర్గయ్య గురువారం కేజీబీవీని సందర్శించారు. పాఠశాలలో ఇంకా ఎవరికైనా డెంగీ పాజిటివ్ ఉందా అనే విషయాన్ని తెలుసుకునేందుకు విద్యార్థినులందరికీ రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీజ కొన్ని రోజులు క్రితం పాఠశాల నుంచి తన స్వగ్రామైన నిడమనూరు మండలం తుమ్మడం వెళ్లిందని, అక్కడి జ్వరం రావడంతో తల్లిదండ్రులు మూడు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. గురువారం విద్యార్థిని బ్లడ్ టెస్ట్ చేస్తే డెంగీ పాజిటివ్ అని నిర్ధారణ అయినట్లు తెలిపారు. దాంతో పాఠశాలను సందర్శించి మిగతా విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులకు అవగాహన కల్పించారు. పరిశుభ్రతతోనే రోగాలు దరిచేరవని, దోమ కాటు వల్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం మోడల్‌స్కూల్, కేజీబీవీలో దోమల మందులను పిచికారీ చేయించారు. త్రిపురారం పీహెచ్‌సీ వైద్యుడు రమావత్ శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రవి, కేజీబీవీ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, సీహెచ్ఓ మాతంగి వెంకటయ్య, సూపర్‌వైజర్ పుట్ట గోపాల్‌రెడ్డి, ఏఎన్ఎం నూర్జహాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌గా అమిత్‌నారాయణ్ బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు చేపట్టిన అమిత్‌నారాయణ్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 5: మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌గా అమిత్‌నారాయణ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, బదిలీపై వెళ్తున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు డివిజన్ అధికారుల సమక్షంలో ఆయన చార్జ్ తీసుకున్నారు. 2022 బ్యాచ్‌కు చెందిన అమిత్‌నారాయణ్ రెండేండ్ల పాటు వికారాబాద్‌లో ప్రొబేషన్ పూర్తి చేసుకొని మొదటి పోస్టింగ్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తాసీల్దార్ హరిబాబు, అధికారులు పాల్గొన్నారు.

కార్యాలయం నుంచి బయటికి వస్తూ కంటతడి పెడుతున్న ఆర్డీఓ

ఆర్డీఓ భావోద్వేగం

మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్‌కు ప్రభుత్వం సబ్ కలెక్టర్ హోదా కల్పించడంతో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు గురువారం రిలీవ్ అయ్యారు. ఆయన కార్యాలయం నుంచి బయటకు వస్తున్న క్రమంలో పలువురు ఉద్యోగస్తులు, స్థానికులు వచ్చి పలుకరించగా భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు.

ఆర్టీసీ సమ్మె కాలం నాటి కేసులు ఎత్తివేయాలి

● ఆర్టీసీ ఉద్యోగ, ప్రజా సంఘాల నేతల డిమాండ్

కోర్టుకు హాజరైన ప్రజాసంఘాల నాయకులు

నల్లగొండ సిటీ, సెప్టెంబర్ 5 : ఆర్టీసీ సమ్మె కాలం నాటి కేసులను ఎత్తివేయాలని ఆర్టీసీ ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. 2019లో ఆర్టీసీ సమ్మె కాలంలో పెట్టిన కేసులకు సంబంధించిన విచారణకు గురువారం వారు జిల్లా కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆనాడు ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగగా వారికి ప్రజా, విద్యార్థి, యువజన సంఘాలు మద్దతు పలికినట్లు పేర్కొన్నారు. అప్పట్లో తమపై పెట్టిన కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో దండంపల్లి సత్తయ్య, ఏసోబు, వీరా నాయక్, కొండేటి మురళి, రామలింగయ్య, కిరణ్, నవీన్ పాల్గొన్నారు.

విద్యార్థినుల సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

ఎస్ఎఫ్ఐ నాయకులకు స్వాగతం పలుకుతున్న స్థానికులు

మిర్యాలగూడ(వేములపల్లి), సెప్టెంబర్ 5: వేములపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, మాడ్గులపల్లి కేజీబీవీ విద్యార్థినుల సమస్యలను పరిష్కరించకపోతే ఆయా తాసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరాహార దీక్షలు చేపడతామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేశ్, ఖమ్మంపాటి శంకర్ హెచ్చరించారు. ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన ఎస్ఎఫ్ఐ మోటార్ సైకిల్ పోరుయాత్ర గురువారం వేములపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాడ్గులపల్లి కేజీబీవీకి సొంత భవనాన్ని నిర్మించకుండా వారిని తిప్పర్తి, వేములపల్లి పాఠశాలలకు మారుస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, నాయకులు రొండి శ్రీనివాస్, కోడిరెక్క వెంకన్న, సైదులు, కావ్య, పావని, శ్రీనునాయక్, జగన్‌నాయక్, సైదా, లక్ష్మణ్‌నాయక్, రమేశ్, రవీందర్, సంపత్, వీరన్న, ప్రసన్న పాల్గొన్నారు.


కొండమల్లేపల్లి జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులకు సన్మానం

దేవరకొండలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

దామరచర్ల : తాళ్ల వీరప్పగూడెంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

రామగిరి, సెప్టెంబర్ 5 : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

శివన్నగూడెంలో..

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడెంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికులకు స్వీట్లు ప